# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 69 | విశాఖపట్నం | 9-12-2025 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 69 | VISAKHAPATNAM | 9-12-2025 TUESDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934




## CC No.3389/2025 కంటెంప్ట్ కేసులో కోర్టు మెట్లు ఎక్కనున్న ఆయుష్ కార్యదర్శి, డైరెక్టర్

# డిడి ధనుంజయరావు ఇంటికా? జైలుకా?

## కాలమే కాటు వేస్తుంది

- డిడి ధనంజయరావు వల్ల, కోర్టు మెట్లు ఏక్క బోతున్న ఆరోగ్య శాఖ కార్యదర్శి
- ఆయుష్ శాఖలో అవినీతి తిమింగళం 10సంవత్సరాలు నుండి కోట్లాది రూపాయలు దోచుకున్న గజదొంగ
- ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు 21మంది డాక్టర్ పోస్టులుకు దారుణమైన అన్యాయం
- కూరగాయలు అమ్ముకున్నట్టే, 21 మంది డాక్టర్లని అమ్మేసిన దొంగలు!
- పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ,జాతికి అన్యాయం జరిగిందని ప్రభుత్వానికి రాసిన లెటర్ ని తొక్కిపెట్టిన ధనుంజయుడు
- గత పది సంవత్సరాల నుంచి ఒకే కుర్చీలో ఒకపక్క సైక్లిన్,మరోపక్క ధనంజయుడు
- బినామీ తోక,డాక్టర్ రఘు వసూలుకి అధ్యడు
- ఆయుష్ శాఖను బురిడీ కొట్టించన ముగ్గురు గజదొంగలు
- ఆయుష్ శాఖ నుండి, ధనుంజయరావు త్వరలో ఇంటికి, విడుకోలు పార్టీకి ఏడుగురు డాక్టర్లు అంట!!
- CC No. 3389/2025 కంటెంప్ట్ కేసులో కోర్టుకు హాజరు కాబోతున్న ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఆయుష్ డైరెక్టర్
- డిడి ధనుంజయరావు స్వార్థం వల్ల ధనార్జనే ధ్యేయంగా చేసిన తప్పులు వల్ల కుంటు పడిన ఆయుష్ డిపార్ట్‌మెంట్
- 10సంవత్సరాలుగా ఒకే సీట్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ సక్లైన్, డిడి ధనుంజయరావుకి సహకరించి గౌరవ హైకోర్టు ఆదేశానుసారం 21 ఆయుర్వేద పోస్టులు ఖాళీగా ఉంచకుండా 72 ఆయుర్వేద పోస్టులు భర్తీ చేసిన వైనం
- డిడి ధనుంజయ రావుచేసిన అవినీతిలో 72 ఆయుర్వేద పోస్టులు భర్తీలో సక్లైన్ ,డాక్టర్ రఘు,వారి కీలకపాత్ర ఎంత? ఏమిటి?
- డిడి ధనుంజయరావును ఇంటికి పంపిస్తారా లేదా జైలుకా?
- కూటమి ప్రభుత్వంలో కూడా వైసీపీ సానుభూతి అధికారిదే హవా, కోన సాగుతున్న వైనం ఒక్క ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లోనే సాగుతున్న వైనం.!!

(పతాకం మేజర్ న్యూస్)

**ఆయుష్ శాఖలోని ఆయుర్వేదం దొంగలు ఎట్లా పడతారు ఏవిధంగా పడతారు అంటే.. ఈరోజు కనివిని ఎరగని రీతిలో భయంకరమైన అవినీతి అక్రమాలు పతాకం న్యూస్ స్టింగ్ ఆపరేషన్‌లో బయటపడిన నిజాలు.**

గౌరవ హైకోర్టు WP నెంబర్ 28170/20221లో ఆర్థిక శాఖ మంజూరు చేసిన 72 ఆయుర్వేద పోస్టులలో 21 పోస్టులు పక్కనపెట్టి,మిగిలిన 51 పోస్టులు భర్తీ చేయమని గౌరవ హైకోర్టు ఆదేశించింది.దానికి ఒప్పుకున్న ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఆయుష్ కమిషనర్.కానీ ఆయుష్ కమిషన్ ట్రాన్ఫర్ కాగానే ప్రభుత్వానికి తెలియకుండా కొత్తగా వచ్చిన కమిషనర్ కి తెలియకుండా మరియు పై అధికారుల నుండి ఏవిధమైన అనుమతి లేకుండా గౌరవ న్యాయస్థానానికి 72 ఆయుర్వేద పోస్టుల్లో 21 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తప్పుడు నివేదిక సమర్పించి 72 ఆయుర్వేద పోస్టులు భర్తీ చేసి భారీగా అవినీతి డబ్బును పోగు చేసిన ధనుంజయుడు.దీనిపై వివరణ కోరగా డిపార్ట్మెంట్లో ఖాళీగా ఉన్న పోస్టులు చూపిస్తున్న వైనం.నిజానికి గౌరవ హైకోర్టు ఆర్థిక శాఖ అనుమతి ఉన్న 21 పోస్టుల్ని పక్కన పెట్టమని దాని సారాంశం మైన అర్థం,కానీ డిడి ధనుంజయుడు ఆర్థిక శాఖ అనుమతులేని, డిపార్ట్‌మెంట్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను చూపించి తన చేతివాటం చూపించి ఆ 21 పోస్టులను ఓపెన్ మార్కెట్లో తెగేసి అమ్ముకున్నాడు.ఈ విధంగా ఇతను చేసిన తప్పులు వల్ల కంటెంప్ట్ కేసును కూడా బెంచ్ మీదకి రానివ్వకుండా ఇప్పటి వరకు మేనేజ్ చేసాడు.

కానీ ఈ నెలలో సీనియర్ కౌన్సిల్ ద్వారా బెంచ్ మీదకి రావడం వల్ల ఇతను చేసిన తప్పులు,ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి సీనియర్ ఐఏఎస్ అధికారి మరియు ఆయుష్ డైరెక్టర్ కోర్టు బోనులో నిలబడవలసిన పరిస్థితిని తీసుకొచ్చాడు.ఇలాంటి పరిస్థితుల్లో ధనుంజయుడు జైలుకా? ఇంటికా? కాలమే నిర్ణయిస్తుంది.

**అవినీతి,అహకారం,దోపిడీ మరియు డబ్బు మయమైన స్పీకింగ్ ఆర్డర్స్ విషయాలు తరువాత సంచిక డిడి ధనుంజయుడు బినామీ డాక్టర్ రఘు.**


పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# నియంత్రించలేరా?

గత కొద్ది కాలంగా పత్రికల్లో గంజాయి సంబంధిత వార్తలు, కథనాలు లేని రోజు లేదు! ఒకవైపు గంజాయి వ్యాపా రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంటే మరో వైపు బాధిత కుటుంబాలు వీధిన పడుతున్నాయి. 2021 నాటికి ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఎఒబి)లో రెండు వేల కోట్ల విలువైన గంజాయి పది వేల ఎకరాల్లో సాగవుతుందని పోలీ సులు గుర్తించారు. ఆరు వేల ఎకరాల్లో ఆంధ్రప్రదేశ్ భూభా గంలోనూ, నాలుగు వేల ఎకరాల్లో ఒడిశా భూభాగంలోనూ గంజాయి సాగవుతుందని అంచనా వేశారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల వైపు ఆదివాసులకు అలవాటు చేయాలని ప్రభు త్వానికి సూచించారు. దేశంలో గంజాయి వినియోగంలో 12వ స్థానంలోవున్న రాష్ట్రంలో నియంత్రణపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు. శాటిలైట్ ఇమేజ్, డ్రోన్లు ఉపయోగించి గంజాయి పంటను ధ్వంసం చేయాలని నిర్ణయమైతే ప్రభుత్వం తీసుకుందిగానీ చర్యలకు వెళ్లలేదు. ఫలితంగా గంజాయి సాగు, రవాణా, వినియోగం తగ్గడంలేదు. 2018 డిసెంబరులో గంజాయి సాగు నిర్మూలనకు సంయుక్తంగా సిఫార్సు చేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పోలీసు, వ్యవసాయ, ఉద్యాన, అటవీ, రెవెన్యూ శాఖాధికారులు ఆదివాసీలకు అధిక ఆదాయం వచ్చే పంటలను ప్రోత్సహించి, మార్కెట్ సౌకర్యం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే గంజాయి సాగు నిర్మూలించవచ్చని ప్రభుత్వానికి నివేదించారు. ఆదాయం వచ్చే వాణిజ్య పంటల వైపు ఆదివాసీలు ఆలోచించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ రాష్ట్రాల్లో పండుతున్న స్ట్రాబెర్రీ, యాపిల్, డ్రాగన్‌ఫ్రూట్ సాగుకు ఏజెన్సీ నేల, ఉష్ణోగ్రతలు సానుకూలంగా వున్నాయని శాస్త్రవేత్తలు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు సాగునీటి వసతి, విత్తన పంపిణీ, మొక్కలు సరఫరా, పంట పెట్టుబడులకు ఆర్థిక సహాయం నిమిత్తం రూ.400 కోట్లు అవసరమని ప్రభు త్వానికి నివేదించారు. గిరిజనుల అటవీ, వ్యవసాయోత్పత్తులు తేనె, చింతపండు, పసుపు, అల్లం, కాఫీ, రెడ్ క్యాబేజీ వంటి పంటలను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించేలా గిరిజన సహకార సంస్థ (జిసిసి) పాత్రను పెంచి, నిధులు సమకూర్చి బలోపేతం చేయాలని పేర్కొన్నారు. వ్యాపారులు, మధ్యవర్తుల బెడదలేకుండా జిసిసి, ఐటిడిఎతో ఆదివాసుల పంటలు కొనుగోలు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనుల తమ ఆదాయాల్లో వచ్చిన స్థిరత్వంతో గంజాయి సాగుకు దూరమవుతారని భావించారు. ప్రత్యా మ్నాయ పంటల సాగుకు ఐటిడిఎ కూడా ప్రణాళిక రూపొందించింది. ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్సాహానికి వివిధ శాఖాధికారులు, ఐటిడిఎ నివేదికలను చంద్రబాబు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల సాగు, అటవీ వ్యవసాయోత్పత్తులు కొనుగోలుకు ఐటిడిఎ, జిసిసిని బలోపేతం చేసివుంటే గంజాయి ఇంతగా విస్తరించేది కాదు. గంజాయి సాగు తగ్గిందని చెబుతున్నా, ప్యాకెట్లలోనూ, ద్రవ రూపంలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న గంజాయి గణనీయంగా బయటపడుతోంది. చెక్‌పోస్టులు పెంచినా, ప్యాకెట్లలోని గంజాయిని పసిగట్టే కుక్కలను పోలీసులు రంగంలోకి దించినా రవాణా ఆగడంలేదు. 2024లో దేశంలో 5,33,903 కేజీల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఇందులో ఒడిశాలో 1,43,761 కేజీలు, మహారాష్ట్రలో 55,351 కేజీలు, ఆంధ్రప్రదేశ్‌లో 53,983 కేజీల గంజాయి వుంది. పోలీసులు పట్టుకున్న గంజాయిలో మూడో స్థానంలో రాష్ట్రం వుంది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం 2018లో దేశ వ్యాపితంగా 63,137, 2019లో 72,721, 2020లో 59,806, 2021లో 78,331, 2022లో 1,15,236 కేసులు నమోదయ్యాయి. గంజాయి కేసులు నమోదు రాష్ట్రంలో 2018లో 534, 2019లో 717, 2020లో 866, 2021లో 1635, 2022లో 1391 జరిగాయి. ఈ గణాంకాలను గమనిస్తే గంజాయి నియంత్రణ, నిర్మూలనకు తీసుకున్న ప్రభుత్వ చర్యలు నామమాత్రంగానే వున్నాయని అర్థమవుతుంది. గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, రవాణా నియంత్రణ, నేరాల విచారణకు ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూఫ్ ఫర్ లా ఎన్‌ఫోర్సుమెంట్ (ఈగల్) ఏర్పాటు, గంజాయి, మాదక ద్రవ్యాలు, నాటు సారా నియంత్రణకు రాష్ట్ర హెూంశాఖ మంత్రి అధ్యక్షతన 2024 నవంబరులో ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉప సంఘం ఆశించిన ఫలితాలు ఇచ్చినట్లు కనబడ్డంలేదు. ప్రభుత్వ చర్యలు గంజాయిని నిర్మూలించి, మత్తుకు యువత బానిస కాకూడదన్న చిత్తశుద్ధితో పని చేస్తే నెల్లూరులో సిపిఎం నాయకుడు పెంచలయ్య గంజాయి మాఫియా చేతిలో హత్యకు గురయ్యేవాడు కాదు. అనేక కుటుంబాలు ఇలా వీధిన పడేవి కావు. పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితురాలు మహిళ కావడం, ఆమె ఇంట్లో రవాణాకు సిద్ధంగా వుంచిన 25 కేజిల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న తీరు చూస్తే, ఆమె, ఆ మాఫియా వెనుక ఏ రాజకీయ నాయకులు, పోలీసులు సహకారం లేకుండా వుంటుందని అనుకోలేం. ప్రభుత్వం ఇప్పటికైనా గంజాయి సాగు, రవాణా, వినియోగం నియంత్రణపై చర్యలు చేపట్టాలి.

# గ్రోత్ రేట్ తగ్గి రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయాం : చంద్రబాబు




**అమరావతి, పతాకం న్యూస్:** గతంలో ఐదేళ్లపాటు అభివృద్ధి ఆగిపోయిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. అదేవిధంగా కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనాన్ని నష్టం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు. 2024-19 మధ్య 13.5 శాతంగా ఉన్న వృద్ధిరేటు 2019-24 మధ్య కాలంలో 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. గత ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చి వెళ్లిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోందన్నారు. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్రస్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారన్న ఆయన, మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాకే వాటిని ముందుకు తీసుకువెళ్లగలిగామన్నారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. అలాగే 2025-26 తొలి అర్ధ సంవత్సరం (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్), 2వ త్రైమాసికం (జూలై నుంచి సెప్టెంబర్) ఫలితాలను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్డీపీ మొత్తంగా 11.28 శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 4లక్షల377 కోట్ల విలువైన జీఎస్డీపీ నమోదు అయ్యిందని వెల్లడించారు. ఇదే సమయానికి భారతదేశ జీడీపీ 8.7 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఈ త్రైమాసికంలో జీఎస్డీపీ గత ఏడాదితో పోల్చుకుంటే 1.11 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ-అనుబంధ రంగాల జీవీఏ 10.70 శాతం, పరిశ్రమల రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని ఆక్షేపించారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గి, వడ్డీ రేటు పెరిగటం వల్ల రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చంద్రబాబు తెలిపారు. ప్రజల చేతుల్లోకి పాలన : సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లామని, వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం పీపీఏలు రద్దు చేయడం వల్ల ఎలాంటి విద్యుత్ వాడుకోకుండా రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని ఆరోపించారు. 950 టీఎంసీల నీరు నేటికి రిజర్వాయర్లలో నిల్వ ఉందన్నారు. ఎస్ఐపీబీల ద్వారా రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఆమోదం తెలిపామన్నారు. అస్తవ్యస్తం చేసిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. గత పాలకులు విద్య శాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారని మండిపడ్డారు. పల్లెపండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# చైనాలోని ఆ ప్రావిన్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాం: గ్లోబల్ సదస్సులో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, పతాకం న్యూస్:** చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్వాంగ్‌డాంగ్ రెండు దశాబ్దాల్లోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'లో ఆయన మాట్లాడుతూ, కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది తమ ఆశయమని అన్నారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలను, అభిప్రాయాలను స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలనేది తమ ఆశయమని అన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడితే అసాధ్యమేమీ కాదని అన్నారు. అందరి సహకారంతో లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రమని, దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నప్పటికీ, 5 శాతం ఆదాయం ఇస్తున్నామని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని అన్నారు. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని అన్నారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నామని అన్నారు. అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనాను అమలు చేయదలిచామని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు మాకు ఆదర్శమని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

# గోదావరిలో తప్పిన పెను ప్రమాదం.. 100 మంది ప్రయాణికుల సురక్షితం



**నరసాపురం, పతాకం న్యూస్:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. సఖినేటిపల్లి, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య వశిష' గోదావరిలో 100 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న పంటు నది మధ్యలో ఆగిపోయింది. ప్రవాహ వేగానికి సాగర సంగమం వైపు కొట్టుకుపోతుండగా, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వివరాల్లోకి వెళితే.. నరసాపురం నుంచి సఖినేటిపల్లికి ప్రయాణికులతో బయలుదేరిన పంటు, నది మధ్యలోకి రాగానే ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఒక్కసారిగా ఆగిపోయింది. సిబ్బంది మరమ్మతులు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. అదే సమయంలో నదిలో ప్రవాహం ఉద్ధ ృతంగా ఉండటంతో పంటు అదుపుతప్పి అంతర్వేది సాగర సంగమం వైపు కొట్టుకుపోవడం ప్రారంభించింది. దీంతో అందులోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నిర్వాహకులు వెంటనే అప్రమత్తమయ్యారు. మరో పంటును పంపి, దాని సహాయంతో నిలిచిపోయిన పంటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దీంతో ప్రయాణికులు, వారి బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ రెండు జిల్లాల మధ్య రోజూ వేలాది మంది ఈ పంటుల మీదే రాకపోకలు సాగిస్తుంటారు.

# సిబ్బంది రోస్టింగ్, అంతర్గత ప్రణాళికల్లో లోపాల వల్లే ఇండిగో సంక్షోభం: రామ్మోహన్‌నాయుడు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** సిబ్బంది రోస్టింగ్, అంతర్గత ప్రణాళికల్లో లోపాల వల్లే ఇండిగో సంక్షోభం తలెత్తినట్టు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రయాణికులపై భద్రతపై ఎలాంటి రాజీపడబోమని స్పష్టం చేశారు. ఇండిగో సంక్షోభంపై రాజ్యసభ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు కేంద్రమంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయక పోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ఏ ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావ ృతం కాకుండా చర్యలు చేపట్టనున్నట్లు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఎఫ్‌టీటీఎల్ నిబంధనల వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్న ఆరోపణలపై కూడా రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇండిగోతో పాటు ఇత విమానయాన సంస్థలను సంప్రదించిన తర్వాతే ఎఫ్‌టీటీఎల్ నిబంధనలపై నిర?యం తీసుకున్నట్లు చెప్పారు. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణమని, పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే రాజ్యసభలో మంత్రి స్పందన వచ్చింది. "ఇండిగో సంక్షోభం ఏ.ఎం.ఎస్.ఎస్‌కు సంబంధించినది కాదు. ఇండిగో అంతర్గత ప్రణాళికలు, సిబ్బంది రోస్టరింగ్ వ్యవస్థలో లోపాల వల్లే ఈ వ్యవహారం జరిగింది. 2025 నవంబర్ ఒకటో తేదీన కొత్త ఎఫ్‌టీఎల్ నిబంధనలు తీసుకువచ్చాం. ఇండిగోతో మాత్రమే కాకుండా ఈ రంగంలో ఇతర ఎయిర్‌లైన్స్‌ను కూడా సంప్రదించి నిర?యం తీసుకున్నాం. ఎఫ్‌టీఎల్ గురించి వారితో సంప్రదించినప్పుడు భద్రత అనేది అత్యంత ముఖ్యమని అందులో ఎటువంటి నిర్లక్ష్యంపై సహించబోమని చెప్పాం. సిబ్బంది గురించి జాగ్రత్త తీసుకుంటాం. పైలెట్ల గురించి జాగ్రత్త తీసుకుంటాం, పూర్తి వ్యవస్థ గురించి జగ్రత్త తీసుకుంటాం, అలాగే ప్రయాణికుల జాగ్రత్తగా చూసుకుంటాం. ఎఫ్‌టీటీఎల్ ప్రవేశపెట్టిన తర్వాత ఒక నెల ఆపరేషన్స్ జరిగాయి. ప్రస్తుత పరిస్థితి ఎఫ్‌టీటీఎల్ వల్ల వచ్చిందన్న ఆరోపణల నేపథ్యంలో ఇది చెబుతున్నా. సిబ్బందిని, రోస్టర్ రోజువారి కార్యక్రమాలకు ఇండిగో పాటించాల్సి ఉంది. నవంర్ ఒటిన ఇండిగోతో సమావేశమయ్యాం. ఆ సమయంలో వారికి అనుమాలు ఉన్న అంశాలపై స్పష్టతనిచ్చాం. అయితే వారు ఈ సమస్య గురించి లేవనెత్తలేదు. అంతా సాధారణంగా నడుస్తున్న వేళ ఆకస్మికంగా 3 వ తేదీన ఈ సమస్య తలెత్తింది. ఈ సంక్షోభాన్ని మేం సాధారణంగా తీసుకోవడంలేదు. దీనిపై విచారిస్తున్నాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావ ృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి." అని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలియజేశారు. అంతకుముందే ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది.

# రోలుగుంట హై స్కూల్ విద్యార్థినీలకు ఆత్మరక్షణ శిక్షణ

**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల భద్రత,శారీరక ద ృఢత్వం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) శిక్షణా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.వి. శేషగిరిరావు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నాగజ్యోతి, ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ కార్యక్రమానికి ప్రత్యేక శిక్షకుడిగా శ్రీ మురళీకృష్ణను డీఈఓ అధికారికంగా నియమించారు. విద్యార్థినులకు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునే నైపుణ్యాలు అందించడం ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం.ఈ శిక్షణ ప్రతి వారం రెండు రోజులపాటు సోమవారం మరియు మంగళవారం రోజుల్లో ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించబడుతుంది.

# హిడ్మా హీరో మీరెందుకు జీరో: భారత్ ఆదివాసీ పార్టీ



**జీకేవీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా హిడ్మా హీరో అయితే మీరెందుకు జీరో అయ్యారు,అవుతున్నారని ఆదివాసీ మాజీ, తాజా ప్రజాప్రతినిధులను భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు సూటిగా ప్రశ్నించారు.ఆదివాసీ సామాజిక పరిస్థితుల కారణంగా హిడ్మా బుల్లెట్ ని నమ్మితే అదే ఆదివాసీ సామాజిక పరిస్థితుల కారణంగా ప్రజాస్వామ్య పద్దతిలో బ్యాలెట్ ని నమ్మి రాజకీయాల్లోకి వచ్చి గెలిచి ఐదేళ్లలో జిరో అవుతున్నారని,గతంలో రెండు,మూడు దఫాలుగా ఎన్నికైనా వారు ఉన్నారని,ప్రస్తుతం మాత్రం నయా బ్యాచ్ ఉందని,వీరు కూడా పార్టీ అధినేతల పోటోలతో గెలిచిన వారేనని,గెలిచిన వీరు ఏ జాతి నుండి వచ్చారో ఆ జాతి బాగోగులు గాలికి వదిలేసారని,అందుకే ఎన్నికలు వచ్చినప్పుడెల్లా ఏజెన్సీలో కొత్తముఖం వెలుగు తుందని,ఈ కొత్త ముఖాలు గతంలో ఎప్పుడు కనిపించనివని,వారికి ఆ పదవి వచ్చిన తర్వాత భూమ్మీద నిలబడరని,ఎంత తొందరగా కోట్లకు అధిపతి అవుదామని చూస్తున్నారే తప్పా,ప్రజల పక్షాన నిలబడటం లేదు.కోట్లకు అధిపతులై కోట్లు కుమ్మరిస్తామన్న ఓట్లు వేయడానికి ఆదివాసీలు సిద్ధంగాలేరన్న విషయాన్ని సదరు ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలని,రాజ్యాంగ పరంగా ఆదివాసీలకు సక్రమించిన హక్కులు,చట్టాలు అమలు కాకుండా పోతుంటే కళ్ళుండి కబోదుల్లాగా,నోరుండి మూగవాళ్ళలాగ నటిస్తున్నారని,జిఓ 3 పోతే ఎంతమంది ప్రజాప్రతినిధులు ప్రతిస్పందించారని,భూబధాలయింపు నిషేధ చట్టం,పెసా చట్టం,అటవీ హక్కుల చట్టం గురించి ఎంతమంది నాయకులకు తెలుసునని,జిఓ నెం 3 సుప్రీంకోర్ట్ కొట్టేస్తే గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వంలో ఉన్న ఆదివాసీ నాయకులు ఏం చేస్తే తమ జాతికి ఉద్యోగాలు వస్తాయని ఆలోచన చేస్తున్నారు,ఎంతసేపు ఎక్కడ దొరుతుందా దోసుకొందాం, దాసుకొందామనే తప్పా ఇంకో ఆలోచన లేదని ఎద్దేవా చేసారు.ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీపార్టీ నాయకులు మద్దేటి అంజిరెడ్డి,పండా కృష్ణమూర్తి, కురసం సత్యనారాయణ దొర తదితరులు పాల్గొన్నారు.

## వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో సోలార్ పి.వి టెక్నీషియన్ ట్రైనింగ్ ప్రారంభం



**చింతపల్లి, పతాకం న్యూస్:** వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సోలార్ పి.వి టెక్నీషియన్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం వాసవ్య మహిళా మండలి కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి ఎం పి డి ఓ సీతా మహాలక్ష్మి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి చేపడుతున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని యువతులు పూర్తిగా సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా జీవితంలో ఎదగాలి అని సూచించారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి మాట్లాడుతూ నైపుణ్యాలు నేర్చుకుంటే యువతులు ఎక్కడైనా నిలదొక్కుకోగలరు ఈ శిక్షణ కుటుంబాల ఆర్థిక సాధికారతకు తోడ్పడుతుంది అని పేర్కొన్నారు.వి ఎం ఎం ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత రాణి మాట్లాడుతూ ఈ శిక్షణ 10 రోజులపాటు జరుగుతుంది. పూర్తి చేసిన వెంటనే ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించేందుకు సంస్థ కట్టుబడి ఉంది అని తెలిపారు సోలారీస్ ఇన్ఫ్రా ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు టి.వి. సాయి ఫణి కుమార్ మాట్లాడుతూ ట్రైనింగ్ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే ప్రతి యువతి నిజమైన నైపుణ్యం సంపాదించాలి అన్నారు. ఎస్ ఎనర్జీ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు సత్య శేఖర్ మాట్లాడుతూ, కమిట్‌మెంట్‌తో నైపుణ్యాలను సోమవారం అనుభవం పెంచుకుంటే అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని యువతకు సూచించారు. ఈ కార్యక్రమానికి 70 మంది నిరుద్యోగ యువతులు హాజరయ్యారు. వీరందరికీ సోమవారం నుండి 10 రోజులపాటు సోలార్ పి వి టెక్నీషియన్ శిక్షణ అందించబడనుంది. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా నానాజీ కృష్ణవేణికి సన్మానం



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం రైవాడ గ్రామానికి చెందిన అది సాధారణమైనటువంటి టిడిపి సీనియర్ కార్యకర్త నానాజీ కృష్ణవేణి అరుదైన గౌరవం ఉన్నదని చెప్పాలి... కాణిపాక వినాయక స్వామి టెంపుల్ డైరెక్టర్ గా ఎన్నికైన తర్వాత టిడిపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు యాదవ సంఘం నాయకులు గజమాలతో సత్కరించిన విషయం అందరికి తెలిసిన విషయమే, అయితే ఈరోజు కాణిపాకంలోని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చేతుల మీదుగా సన్మానం మాకెంతో ఒక కార్యకర్తగా గౌరవాన్ని ఇచ్చిందని మమ్మల్ని ఆదరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మా పుట్టక టిడిపి,పార్టీ కోసం కష్టపడిన మాకు ఇచ్చిన గౌరవం అమోఘం అని విలేకరులతో నానాజీ కృష్ణవేణి అన్నారు.

## చింతకుంట రత్నమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన నేతలు





**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ స్వగ్రామం, కడప జిల్లా పొట్లదుర్తి గ్రామంలో తన నివాసం వద్ద సీఎం రమేష్ తల్లి రత్నమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి కూటమి పెద్దలు,శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు, మంత్రులతో కలిసి హాజరు అయిన ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త అంగ దుర్గ ప్రశాంతి మరియు మంత్రులు కింజరపు అచ్చెన్నాయుడు,అనిత,స్పీకర్ అయ్యన్న ఎమ్మెల్యే లు పాల్గన్నారు.

## పాకలపాడులో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం పాకలపాడు గ్రామంలో ఆదివారం శ్రీ ధర్మశాస్త్ర రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనిల్‌కుమార్ నీరుకొండ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం ఘనంగా విజయవంతమైంది. సుమారు 80 మంది గ్రామస్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన ఉచిత వైద్య సేవలు అందజేశారు.ఈ శిబిరంలో గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ నిత్య,ఆర్థోపీడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ మహేంద్ర,డాక్టర్ పూజిత,డాక్టర్ ఆనంద్,డాక్టర్ హర్షవర్ధిని,డాక్టర్ శేషు తదితర వైద్యులు సేవలందించారు. రక్తపోటు,చక్కెర నియంత్రణ,స్త్రీల ఆరోగ్యం,ఎముకల సమస్యలు తదితర పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న,గ్రామ నాయకులు కిల్లాడ వెంకటరమణ,అల్లు సాయి,చుక్కల సత్యనారాయణలు అయ్యప్ప స్వామి చిత్రపటం ముందు దీపం వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ వంకదారి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద,అవసరమైన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను ఉచితంగా అందించడమే మా సంస్థ ముఖ్య ధ్యేయమని,ఇటువంటి శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయి. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.గ్రామస్థులు ఈ ఉచిత శిబిరానికి హాజరైన వైద్య బృందం,సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షాధార పంటలకు నీటి తీరువా చెల్లించాలి

### 8 సంవత్సరాల బకాయిలు ఒకేసారి చెల్లించాలని రైతుల డిమాండ్



**కె.కోటపాడు, పతాకం న్యూస్:** వర్షపు నీటిపై ఆధారపడే పల్లపు భూములకు నీటి తీరువా చెల్లించాలని రెవెన్యూ అధికారులు రైతులకు డిమాండ్ నోటీసులు అందిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఎనిమిది సంవత్సరాల బకాయిలు ఒకేసారి చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. రైతులకు విద్యార్థులకు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా, ముందు వారి పేరుపై ఉన్న నీటి తీరువా బకాయిలు చెల్లిస్తేనే పత్రాలు మంజూరు చేస్తామని వీఆర్వోలు ఖరాఖండిగా చెబుతున్నారు. గతంలో ప్రభుత్వం నదీ పరివాహక ప్రాంతాలు , రిజర్వాయర్ల ద్వారా నీటి సౌకర్యం పొందుతున్న భూములకు మాత్రమే నీటి తీరువా చెల్లించుకునేవారు. ఆ నీటి ద్వారా సంవత్సరం అంతా పంటలు పండిస్తుండేవారు. ఇప్పుడు కొత్తగా సాగునీటి చెరువుల క్రింద భూములకు కూడా నీటి తీరువా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాగునీటి చెరువులపై ఆధారపడే భూముల్లో వర్షం పడితేనే పంటలు పండుతాయి, లేకపోతే పంటలు వేసే పరిస్థితి ఉండదు. అటువంటప్పుడు వర్షాధారంపై పండించే భూములకు నీటి తీరువా ఎందుకు చెల్లించాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. అది కూడా గత ఎనిమిది సంవత్సరాలుగా అడగకుండా ఒకేసారి బకాయిలు చెల్లించాలని వత్తిడి చేయడం అన్యాయమని రైతులంటున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రైతులకు డిమాండ్ నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. కే కోటపాడు మండలంలో సుమారు 6 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయాయి అన్నారు . వర్షాధార పంటలకు కూడా నీటి తీరువా చెల్లించాల్సిందేనని అధికారులు స్పష్టం చేశారు.

## ఉద్భవ్-2025లో మెరిసిన కొయ్యూరు ఏకలవ్య విద్యార్థులు



**కొయ్యూరు, పతాకం న్యూస్:** డిసెంబర్ 3,4,5 తేదీల్లో విజయవాడ కె.ఎల్. విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఉద్భవ్ 2025 జాతీయ స్థాయి సాంస్కృతికోత్సవంలో కొయ్యూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు.కొయ్యూరు మండలం బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ జట్టు వివిధ సాంస్కృతిక విభాగాల్లో పాల్గొని ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చి ద్వితీయ స్థానం సాధించడం విశేషం. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.విద్యార్థుల ప్రతిభ రాష్ట్రానికి,జిల్లాకి గర్వకారణంగా నిలిచిందని ఇ.ఎమ్.ఆర్. స్కూల్ ప్రిన్సిపాల్ డా.సతీష్ కుమార్ తెలిపారు.

## అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలని 'పీసా' నాయకుల డిమాండ్



**కొయ్యూరు, పతాకం న్యూస్:** గిరిజన ప్రాంతాల్లో అర్హత ఉన్న వితంతువులు,50 ఏళు నిండిన గిరిజనులు, వికలాంగులు వంటి అనేకమంది లబ్ధిదారులు పెన్షన్ కోసం నెలలుగా ఎదురుచూస్తు న్నప్పటికీ,ప్రభుత్వం ప్రస్తుతం కేవలం "స్పవుజ్ పెన్షన్"కు మాత్రమే అవకాశం ఇవ్వడం అన్యాయమని "పీసా" మాజీ మండల ఉపాధ్యక్షులు కాకర స్వామినాయుడు అన్నారు.రాజేంద్రపాలెంలో తాజా "పీసా" ఉపాధ్యక్షులు గంగరాజు(బాలకృష్ణ)తో కలిసి ఆయన అధికారులు పట్ల తమ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాకర స్వామినాయుడు మాట్లాడుతూ భర్త మరణించి ఇద్దరు, ముగ్గురు చిన్న పిల్లలతో కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న వితంతువులకు పెన్షన్ పెద్ద సహాయం అవుతుందని,50 ఏళ్లు నిండిన గిరిజనులు కూడా పెన్షన్ కోసం వేచిచూస్తున్నప్పటికీ,కొత్త దరఖాస్తులు స్వీకరించేందుకు గ్రామ సచివాలయాల్లో పెన్షన్ సైట్ ఇప్పటికీ ఓపెన్ చేయకపోవడం బాధాకరమన్నారు.గత ప్రభుత్వం ఏడాదిలో జూన్ నుండి డిసెంబర్ వరకు దరఖాస్తు చేసిన వారికి జనవరిలో,ఫిబ్రవరి నుండి మే మధ్యలో దరఖాస్తు చేసిన వారికి జూన్‌లో రెండు విడతలుగా అనేక రకాల పెన్షన్లు మంజూరు చేసేదని గుర్తు చేశారు.ఇప్పుడు కొత్త దరఖాస్తులకు అవకాశం లేకుండా పెన్షన్లు ఎలా మంజూరు అవుతాయని ఆయన ప్రశ్నించారు.గిరిజన ప్రాంతాల వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పెన్షన్ సైట్‌ను తక్షణమే ఓపెన్ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు.అర్హులందరికీ పెన్షన్లు అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని "పీసా" మాజీ, తాజా ఉపాధ్యక్షులు డిమాండ్ చేశారు.

## దేశ సేవలో భాగస్వామ్యమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

**చోడవరం, పతాకం న్యూస్:** విద్యార్థులను దేశసేవలో భాగ స్వామ్యం చేయడమే జాతీయ సేవా పథకం(ఎనఎస్ఎస్) ఏర్పాటు లక్ష్యమని అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ ఎన్ పరమేశ్వరి అన్నారు. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -2 అంకుపాలెం లో ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్,పోగ్రామ్ ఆఫీసర్ బి పిచ్చమ్మ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ ఎన్ పరమేశ్వరి , మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ద్వారా ఎన్నో ఉచిత సేవలు అందిసస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను అభినందించి సత్కరించారు.ఈ మేరకు వాలంటీర్ల తో నిర్వహించారు. కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ , 28 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి. కుమార్ రాజు పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలిపారు, రిసోర్స్ పర్సన్ ఇంగ్లీషు ఉపాధ్యాయులు మల్లి బాబు గారు కమ్యూనికేషన్ స్కిల్స్ ను బోధించారు, అనంతరం మరొక రిసోర్స్ పర్సన్ డాక్టర్ సతీష్ కుమార్ విద్యార్థులు ఒత్తిడికి లోనవగూడదని, జీవితం చాలా విలువైనద నీ, ఆత్మ హత్య లు చేసుకోకూడదన్నారు.

## గంగవరం పోర్టు గేటు వద్ద మత్స్యకారుల ధర్నా

**విశాఖపట్నం పతాకం న్యూస్:** గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు సోమవారం ఆందోళన చేపట్టారు. తమకు రావల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. గంగవరం పోర్టు గేటును తీసి లోపలికి వెళ్లడానికి మత్స్యకారులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.2 లక్షలు ఇవ్వడానికి ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది.. కానీ వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేసింది. అయితే పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయంటూ . అధికారులు సాకులు చెబుతున్నారని తమ బకాయిలను ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం కార్మికులంతా గేటు వద్దకు వచ్చారు. అప్పటికే పోలీసుల బలగాలు అక్కడున్నాయి. కార్మికుల ధర్నా తీవ్రతరం కావడంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.

## త్వరలోనే విభిన్న ప్రతిభావంతుల కోసం కమ్యూనిటీ హాల్ : మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, పతాకం న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం కృషి చేస్తారని, త్వరలోనే కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేస్తామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణంలోని చర్చిపేటలో జ్యోతిర్మయి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 66వ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ మాసోత్సవానికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పలువురు విభిన్న ప్రతిభావంతులకు తినిపించారు. ఈ సందర్భంగా అన్ని అవయవాలు బాగుండి ఏమీ చేయలేని వారిని ఉదహరిస్తూ విభిన్న ప్రతిభావంతుడైన ర్యాలీ శివ డాక్టరేట్ సాధించడం పట్ల మంత్రి దుర్గేష్ హర్షం వ్యక్తం చేసి సంబంధిత పత్రాన్ని అందించి ప్రశంసించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతుల కోసం కృషి చేస్తున్న శివ చేస్తున్న కృషిని అభివర్ణిస్తూ ఘనంగా సత్కరించారు. శివ సాధించిన డాక్టరేట్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల కోసం చేసిన సేవలను గుర్తిస్తూ మదర్ థెరిస్సా అవార్డు పొందిన వంగా కృపా వరప్రసాద్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కోసం కమ్యూనిటీ హాల్ కేటాయించలని పలువురు చేసిన విజ్ఞప్తి మేరకు తాను మున్సిపల్ అధికారులతో మాట్లాడాలని, అతి త్వరలోనే మంజూరు అవుతుందని భరోసానిచ్చారు. ఇప్పటికే రెండు మూడు గుర్తించామని, అందులో ఒకటి కేటాయిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులల్లో అపారమైన శక్తి సామర్థ్యం, అంతులేని ఆత్మస్థైర్యం ఉంటుందని, అవకాశాలు ఇస్తే ప్రతి ఒక్కరు అద్భుతాలు సృష్టించగలరని వారిలో ధైర్యం నింపారు. విభిన్న ప్రతిభావంతులు సైతం అన్ని రంగాల్లో తమ ప్రతిభ కనబరుస్తూ రాణిస్తున్నారని పేర్కొన్నారు.

## సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం సంతలో ఆదివారం సీఐటియూ నాయకులు బహిరంగ ప్రచారం నిర్వహించారు.ఈనెల డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రచార కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు,రైతు సంఘం జిల్లా నేత మంగతాయారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక విధానాలను ఎదిరించేందుకు,నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయించేందుకు,పనిగంటల పెంపును అడ్డుకునేందుకు ఈ మహాసభలు కీలకమని,అంగన్‌వాడీ,ఆశా,మధ్యాహ్నం భోజన సిబ్బంది,,వెలుగు,స్కూల్ ఆయాలు తదితర స్కీం కార్మికులకు కనీస వేతనం,సామాజిక సదుపాయం, ఉద్యోగ భద్రత కల్పించాలని పలు డిమాండ్ లను కోరుతూ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జనవరి 4న ఆర్.కె.బీచ్‌లో జరగనున్న బృహత్తర బహిరంగ సభలో లక్షలాది కార్మికులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, సీఐటీయూ నాయకులు ఈరేల్లి చిరంజీవి,దంట్ల శివ,కెవిపిఎస్ నాయకులు కె.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు



మాకవరపాలె, పతాకం న్యూస్: అనకాపల్లి జిల్లా మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సొంత నిధులతో సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ విద్య జీవిత నిర్మాణంలో అత్యంత కీలకమని,ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి మెరుగైన స్థాయికి ఎదగాలని జనసేన పార్టీ కృషి చేస్తోందని ఆయన తెలిపారు. సరైన మార్గదర్శకత్వం,అవసరమైన విద్యా వనరులు అందితే విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. ప్రతిరోజూ చిన్న లక్ష్యం సాధించడం,పెద్ద విజయాలకు దారితీస్తుందని విద్యార్థులకు ఉత్సాహాన్నిచ్చారు. విద్యా సేవా కార్యక్రమాల భాగంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేపట్టామని ఆయన వెల్లడించారు.తదుపరి బేస్‌బాల్‌లో నేషనల్‌కు ఎంపికైన విద్యార్థులు జి.రాజేష్,తులసిరాజ్, సి.హెచ్.భువనేశ్వరీతో పాటు జిల్లా,రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన ఇతర విద్యార్థులను సూర్యచంద్ర అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్,పంచాడ హరినాథ్,మాకవరపాలెం జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు,పార్టీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 12న జరిగే అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయండి




**నర్సీపట్నం, పతాకం న్యూస్ :** నర్సీపట్నం ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. కార్యాలయాధికారి ప్రసాద్‌కు సమస్యలను వివరించారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్ల ప్రమోషన్లు, హెల్పర్ల ప్రమోషన్లకు గైడ్‌లైన్స్ విడుదల చేయాలని కోరారు. అంగన్వాడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గౌరవ వేతనం పొందుతున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పేర్కొనడాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించి మెనూ ఛార్జీలను పెంచాలని, గ్యాస్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగనున్న ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు డి. మహాలక్ష్మి, రమణమ్మ, కృష్ణవేణి, నాగమణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## 400 మీటర్లు.. "పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం".. వైకల్యాన్ని ఓడించిన ప్రసాద్




**బుచ్చయ్యపేట, పతాకం న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిబ్బిడి లో 8వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థి పల్లి ప్రసాద్ 400 మీటర్లు పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సంపాదించాడు. సమగ్ర శిక్షా - సహిత విద్యా విభాగం అనకాపల్లి లో రాష్ట్ర పారా స్పోర్ట్స్ విభాగం నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రథమ స్థానం సాధించాడు. ప్రధానోపాధ్యాయులు సత్యారావు, ఉపాధ్యాయ సిబ్బంది ప్రసాద్ ని అభినందించారు. మెడల్, ప్రశంసా పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు , అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి. అప్పారావు, నితిన్ ఫౌండేషన్ ప్రతినిధులు చేతుల మీదుగా అందుకున్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయులు బి. అప్పలరాజు తెలిపారు. త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించు క్రీడా పోటీలకు హాజరుకానున్నాడని ఈ సందర్భంగా తెలిపారు. ప్రసాద్ ను క్రీడలకు సంసిద్ధం చేయడంలో ప్రత్యేక ఉపాధ్యాయులు రాజు, ఫిజికల్ డైరెక్టర్ శంకర్, కృష్ణ ప్రసాదులు తర్ఫీదు ఇచ్చారు.

## చురుగ్గా పీఎం ఆవాస్ యోజన సర్వే



**ఇచ్ఛాపురం, పతాకం న్యూస్:** జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. వాస్తవానికి గత నెల 30తోనే దరఖాస్తుల స్వీకరణ ప్రకియ ముగిసినా.. ప్రభుత్వం ఈ నెల 14 వరకూ గడువు పెంచింది. ఈ పథకం కింద పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1.59 లక్షలు మంజూరు చేస్తుంది. ఇంటి నిర్మాణానికి రూ.1.20 లక్షలు, స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12వేలు, ఉపాధి హామీ పథకం కింద మరో రూ.27వేలు అందిస్తారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం మరికొంత మొత్తాన్ని అందజేయనుంది. కొద్దిరోజులుగా సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి దరఖాస్తులు నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకూ ఇళ్ల కోసం 56వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలో 9,671 దరఖాస్తులు వచ్చాయి. అత్యల్పంగా శ్రీకాకుళం నియోజకవర్గంలో 4,708 దరఖాస్తులు అందాయి. ఆమదాలవలసలో 7,979, పాతపట్నంలో 7,437, టెక్కలిలో 6,061, ఇచ్ఛాపురంలో 6,133, నరసన్నపేటలో 8,331, పలాస నియోజకవర్గంలో 5,695 దరఖాస్తులు వచ్చాయి. ఇంకా వారం రోజులపాటు గడువు ఉండడంతో దరఖాస్తులు పెరిగే అవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ లేఅవుట్ల పేరిట నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారులు ఇళ్లు కట్టేందుకు ముందుకు రాలేదు. అందుకే ఈసారి అర్హత, ఆసక్తి ఉన్న వారికి మాత్రమే ఇళ్లను మంజూరు చేయనున్నారు.

## ఎస్సై రిషికేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన సబ్ ఇన్‌స్పెక్టర్ రిషికేశ్వర రావును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినం దనలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రిషికేశ్వరరావును నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు,లింగంపేట సర్పంచ్ సంతోష్‌లు స్టేషన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ,శాంతిభద్రతల కాపాడంలో ఎస్ఐ రిషికేశ్వరరావు సేవలు విజయవంతమవ్వాలని కోరుకుంటున్నామని,ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే విధంగా పనిచేస్తారని ఆశిస్తున్నామని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాగాపురం ఉప సర్పంచ్ పి.సుబ్రహ్మణ్యం,వైసీపీ పార్టీకి చెందిన లంక లోవనారాయణ,లంక శివ,వాసం లోవ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ముగ్గురు జూదగాళ్ళు అరెస్ట్



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రాజవొమ్మంగి గ్రామ శివారు శాంతినగర్ ప్రాంతంలో చిత్తులాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను రాజవొమ్మంగి ఎస్ఐ శివకుమార్ సిబ్బందితో చిత్తులాట ఆడుతున్నారని సమాచారంతో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3,000/- రూపాయల నగదును, రెండు 5 రూపాయల కాయిన్స్ లను సీజ్ చేసి దొరికిన ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగింది. చిత్తులాట జరిగినప్పుడు ఎస్ఐ మరియు సిబ్బంది రైడ్ చేసిన సమయంలో నలుగురు వ్యక్తులు పారిపోగా వారి మీద కూడా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. పరారీలో ఉన్న ముద్దాయిలు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## యూత్ హాస్టల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా , నర్సీపట్నం అడ్ హాక్ యూనిట్ ఆధ్వర్యంలో గిరిజనులకు ఉపకరణాలు పంపిణీ




**జీకేవీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా జీకేవీధి మండలంలో రంపుల, పిల్లిగొంది, కొక్కితపాడు దొకులూరు, బంధవీధి, చాపరాతి పాలెం పెద లంక , తియ్య మావిడి గ్రామాల ప్రజలకు స్పందన చేయూత ఫౌండేషన్ మరియు సద్భావన చారిటబుల్ ట్రస్ట్- హైద్రాబాద్ , రోటరీ క్లబ్- వైజాగ్ స్మార్ట్ సిటీ హెల్పింగ్ హార్ట్స్ అనకాపల్లి అరుణోదయటి ఫౌండేషన్ , అభయం ఫౌండేషన్ , లయన్స్ క్లబ్- స్టీల్ సిటీ , మీనాహరి చారిటబుల్ ట్రస్ట్ మరియు ఎంతో మంది దాతల సహకారం తో కలిసి సుమారు 150 పై చిలుకు గిరిజన కుటుంబాలకు నిత్యం ఉపయోగపడే కత్తులు, వ్యవసాయానికి రగ్గులు , చలి దుస్తులు అయిన స్వెట్టర్ మరియు మంకీ క్యాప్ , గొడుగులు , చీరలు ఇవ్వడానికి వెళుతున్నట్లు యూత్ హాస్టల్ కన్వీనర్ పాలపర్తి సత్యానందం చెప్పారు. నర్సీపట్నం లో ముఖ్య అతిథి గా విచ్చేసిన లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ యూత్ హాస్టల్ సభ్యులు అయిన లయన్ డి రాఘవేంద్ర రావు చేతులు ద్వారా ఫ్లాగ్ ఆఫ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నాగరిక ప్రపంచానికి దూరంగా కొండల్లో పేదరికం లో వున్న ఆదిమ వాసులకు సహాయార్థం స్వచ్ఛంద సంస్థలను కూడగట్టి సుమారు రూ 2 లక్షలు విలువుతో వస్తువులు ఇవ్వడం మానవత్వం కు గొప్ప నిదర్శనం అని తెలిపారు. విశాఖపట్నం లో వున్న స్పందన చేయూత ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు సమాజం లో పేద వారికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. స్పందన తో పాటు చాలా సంస్థలు కలవడం పెద్ద కార్యక్రమాలకు నాంది అన్నారు.నర్సీపట్నం వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత, నర్సీపట్నం యూత్ హాస్టల్ కో కన్వీనర్, లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ అధికారి గోపాల రావు, స్పందన చేయూత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఈపూరి బుచ్చి రాజు,కార్యక్రమం లో మరొక ఫౌండర్ ఈపూరీ సీతారామ రాజు, ఆనంద్, కిషోర్ , యోగేష్ కుమార్ గార్గ్ , వేణు, గవ్వ హరికృష్ణ , సత్య ప్రకాష్ , పి సత్యనారాయణ (బుజ్జి ), పి వరహాలబాబు, పనసల ప్రసాద్ రంపుల హెచ్ఎం , పొంగి కృష్ణ వంశీ సర్పంచ్, సప్పగడ్డ ఆనంద్ వైస్ ఎంపీపీ మరియు మెంబెర్స్ త్రిమూర్తు పంచాయతీ అధ్యక్షులు వస్పర్ ప్రసాద్ కొర్ర బాలయ్య గమ్మెల దొరబాబు ఆ సవర్కరు అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొయ్యూరు, రేవళ్ల సచివాలయాలను సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో



**కొయ్యూరు, పతాకం న్యూస్:** జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో సోమవారం కొయ్యూరు మరియు రేవళ్ళు సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో సిబ్బంది హాజరు పట్టిక,మూమెంట్ రిజిస్టర్‌తో పాటు ఇతర రిజిస్టర్లను పరిశీలించారు.ఉద్యోగులు సమయపాలన పాటించడం అత్యంత అవసరం అని ఆయన సూచించారు. ప్రజలకు అందించే సేవలు ఏవీ ఆలస్యం కాకుండా సకాలంలో అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సేవలలో పారదర్శకత మరియు సమయపాలనపై దృష్టి పెట్టాలని, గ్రామస్థులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని డిప్యూటీ ఎంపీడీవో తెలిపారు.

## ఇండిగో సంక్షోభం వేళ .. టికెట్ రీఫండ్‌లపై కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాలు రద్దవడంపై ఏర్పడిన సంక్షోభం కారణంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎయిర్‌పోర్టుల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల టికెట్ రీఫండ్‌లపై ఇండిగో కీలక ప్రకటన చేసింది. రీఫండ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయడానికి సంస్థ అనేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. ఇండిగో విమానాల రద్దు సమస్యను పరిష్కరించడానికి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమై, ఈ సంక్షోభం కారణమైన అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిపింది. ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి, సిఈఒ, బోర్డు సభ్యుల సహకారంతో క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ గ్రూప్ రద్దయిన విమానాలను తిరిగి పునరుద్ధరించేందుకు, అలాగే ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇంకా, రద్దయిన విమానాల రీఫండ్‌లు, రీషెడ్యూలింగ్‌లు, ఇతర అనుబంధ సమస్యలపై మినహాయింపులు ఇవ్వడంపై బోర్డు సభ్యులు తన ప్రణాళికలను కొనసాగిస్తున్నట్లు ఇండిగో తెలిపింది.

## హోంగార్డులకు అండగా ఉంటాం




**భీమవరం, పతాకం న్యూస్:** పోలీసు శాఖ ఆధ్వర్యంలో 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి హోంగార్డ్స్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. హోంగార్డుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ప్రాధాన్యం ఇస్తుందని, వారికి అండగా ఉంటుందన్నారు. హోంగార్డ్స్ వ్యవస్థ ప్రజలు, పోలీసు బలగాలకు వెన్నెముకగా నిలుస్తోందని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణతోపాటు జైళ్లు, అగ్నిమాపక వంటి కీలక విభాగాల్లో హోంగార్డులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వారి ఆరోగ్య పరిరక్షణ, భవిష్యత్ భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఏఎస్పీ వి.భీమారావు, ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ ఎంవీవీ.సత్యనారాయణ, డీఎస్పీలు జి.శ్రీవేద, డి.విశ్వనాథ్, హోం గార్డు ఇన్‌చార్జి ఆర్ఎస్ఐ కె.గోపీకృష్ణ పాల్గొన్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతలు, కేసుల పురోగతిపై జిల్లా పోలీసు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో, అత్యాచార కేసులు, రోడ్డు ప్రమాదాల కేసుల దర్యాప్తు తీరుతెన్నులపై పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించారు. పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని, నాణ్యమైన చార్జిషీట్లు దాఖలు చేసి నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల సంఖ్య, అరెస్టుల వివరాలు, చార్జిషీట్లు దాఖలు చేసిన స్థితి, దర్యాప్తు ఆలస్యానికి గల కారణాలపై నివేదికలు కోరారు. కేసుల ఛేదన, నేర నియంత్రణకు దోహదపడే పలు సూచనలు, మెలకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.

## ఏకలవ్య గురుకులంలో ఉపాధ్యాయుల దాష్టీకం



**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుపతి జిల్లా ఓజిలి మండలం వాకాటివారికండ్రిగ వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో 20 విద్యార్థులను ఇద్దరు ఉపాధ్యాయులు విచక్షణారహితంగా చితకబాదిన ఘటన వెలుగులోకి వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రుల కథనం మేరకు.. సాయంత్రం స్టడీ అవర్‌లో చదువుకోకుండా అల్లరి చేస్తున్నారంటూ వైస్ ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ 20మంది ఏడో తరగతి విద్యార్థులను చితకబాదారు. మంచినీటి పైప్‌తో కొట్టడంతో పలుచోట్ల విద్యార్థుల చర్మం కమిలిపోయింది. ఆదివారం పాఠశాలకు వెళ్లిన తల్లిదండ్రులు పిల్లల చర్మం కమిలిపోయి, వాతలు కనిపించడంతో ఆరా తీశారు. వైస్ ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ తీవ్రంగా కొట్టారని, అతనికి హిందీ టీచర్ హరికృష్ణ సహకరించారని పిల్లలు చెప్పారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఎవరినీ పాఠశాల లోపలకు వెళ్లనీయకుండా ఉపాధ్యాయులు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థుల తలిదండ్రులు పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రీకాంత్ గురుకుల పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పూర్తి వివరాలను పోలీసు ఉన్నతాధికారులకు, విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, హిందీ టీచర్ హరికృష్ణను ఉన్నతాధికారులు ఆదివారం సస్పెండ్ చేశారు.

# ప్రశ్నార్థకంగా మారిన రెవెన్యూ 'ప్రక్షాళన'



- **క్షేత్రస్థాయి ఉద్యోగుల్లో కానరాని మార్పు**
- **సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ రైతుల ఆందోళన**

**అమరావతి, పతాకం న్యూస్:** రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడుతున్నా క్షేత్రస్థాయిలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనేన్నట్లు దర్శనమిస్తున్నాయి. పిజిఆర్ఎస్‌లో ప్రభుత్వానికి అందుతున్న ఫిర్యాదుల్లో అత్యధిక శాతం దరకాస్తులు రెవెన్యూశాఖ నుంచే అందుతుండటం ఆశాఖ పనితీరుకు అద్దంపడుతోంది. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు సైతం క్షేత్రస్థాయిలో పరిష్కారం కావడం లేదంటూ రైతుల్లో ఆందోళన నెలకొంది. భూములు రీసర్వే జరిగిన గ్రామాల్లో సైతం భూ వివాదాలు తగ్గకపోవడానికి ప్రధానంగా జాయింట్ ఎల్‌పిఎమ్‌లే కారణమని అన్నదాతలు పేర్కొంటున్నారు. రెవెన్యూలో పెండింగ్ దరకాస్తులు పెరిగిపోతుండటం పట్ల ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. పెండెన్సీని తగ్గించే కార్యక్రమంలో భాగంగా సాధా బైనామా (అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్స్) భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం గడువును మరోసారి పొడిగించింది. ఫారమ్-10 ద్వారా దరకాస్తులు చేసుకునేందుకు చిన్న, సన్నకారు రైతులకు 2027 డిసెంబరు31వరకు గడువు తేదీని పెంచింది. ఈ దరకాస్తులను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో స్వీకరించనున్నారు. ఇది సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు రైతులకు చివరి అవకాశంగా పరిగణించాలని ప్రభుత్వం పేర్కొంటోంది. సింపుల్‌గా జరగాల్సిన సాదాబైనామా ప్రక్రియకు క్షేత్రస్థాయిలోని ఉద్యోగులు ఉదారంగా వ్యవహరించకపోవడం వల్లనే ఈ ప్రక్రియ ఆలస్యం అవుతోందని ప్రభుత్వం భావిస్తోంది. చిన్న చిన్న విషయాలను అడ్డుపెట్టుకుని క్షేత్రస్థాయిలో ఫైళ్లను క్లియర్ చేయకపోవడమే కారణమని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సాదాబైనామాలోపై గడువును పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. భూములు రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ విస్తీర్ణంలో తేడాలను సరిదిద్దాలని రైతులు నెత్తీ నోరు కొట్టుకుంటున్నా పరిష్కరించే నాథుడే కనబడటం లేదని వాపోతున్నారు. పిజిఆర్ఎస్‌లో ఇచ్చే వినతులకు పెద్దగా స్పందన కనబడకపోవడంతో చివరికి టిడిపి కార్యాలయంలో ప్రజా వినతుల దినోత్సవం రోజున కూడా పెద్ద ఎత్తున రైతులు వినతులు అందుతున్నాయి. తమ గ్రామంలోని సర్వే నెంబరు 210లో 0.85 సెంట్ల భూమి తనకు ఉందని, 2001లో పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసినప్పటికీ రీ సర్వేలో ఈ భూమి 0.85 సెంట్లు మాత్రమూ చూపించారని, సరిచేయమని ఎన్ని సార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేక పోయిందంటూ ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన రంగమ్మ మంత్రి కొల్లు రవీంద్రకు ఫిర్యాదు చేసింది.

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం భీమవరానికి చెందిన త్రివేణి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు సర్వే నెంబరు 799/1ఎలో 20 సెంట్ల భూమి తనకు రాసి ఇచ్చారని అందులో 10 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్ చేశారని మిగిలిన 10 సెంట్లు ఆన్‌లైన్ చేయమని అడుగుతున్నా పట్టించుకునే వారే లేక పోయారని ఆమె వాపోయారు. ఇదే తరహాలో తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదంటూ పలువురు టిడిపి అగ్రనేతలకు ఫిర్యాదులు చేసే వారి సంఖ్య రోజు రోజుకీ గణనీయంగా పెరుగుతోంది. భూముల సమస్యలు పరిష్కరించకపోవడం, వెబ్‌ల్యాండ్‌లో పూర్తి స్థాయి విస్తీర్ణం నమోదు చేయకపోడంతో రైతులు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. జాయింట్ ఎల్‌పిఎమ్‌ల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో ఆయా భూ యజమానులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇకనైనా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు ప్రజాసేవలో నిమగమయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు హైదరాబాద్ ముస్తాబు

**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా హైదరాబాద్ నగరం ముస్తాబైంది. ఓ వైపు అత్యాధునిక టెక్నాలజీ హంగులు.. మరోవైపు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపుతో ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారులు, సమిట్ వేదిక.. ఇలా అన్ని చోట్లా హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు, ఆధునిక విజువల్ ఎఫెక్టులతో ప్రత్యేకంగా పెట్టుబడుల పండగ వాతావరణం సఅష్టించారు. చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి నగరానికి వచ్చే జాతీయ, అంతర్జాతీయ అతిథులకు తెలంగాణ సాంస్కఅతిక వైభవాన్ని చూపించనున్నారు. సచివాలయం వద్ద త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్‌తో రాష్ట్ర అభివఅద్ధి తీరును, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా చూపించడానికి ప్రణాళిక రూపొందించారు. రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో డిస్ ప్లేలు ఏర్పాటు చేశారు. దుర్గం చెరువులో ప్రత్యేక ఆకర్షణగా గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్.. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లోగోను ఇన్‌లిట్ టెక్నిక్‌తో ప్రదర్శించనున్నారు. హుస్సేన్ సాగర్‌లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత-రైతు ప్రధాన కార్యక్రమాలు, 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం వంటి ముఖ్య అంశాలను ప్రదర్శించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి సమిట్ వేదిక వరకు వెళ్లే రోడ్డుపై భారీ డిజిటల్ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఈ స్క్రీన్లపై భారత్ ఫ్యూచర్ సిటీకి ఎలా చేరుకోవాలి.. ఎంత దూరం.. వంటి వివరాలు పొందుపరిచారు. నగర వ్యాప్తంగా గ్లోబల్ సమిట్ లోగోతో తయారు చేయించిన 1500 రంగురంగుల జెండాలతో వేడుక వైభవాన్ని చాటనున్నారు. హైదరాబాద్ నగరంలో పది వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక సమాచార స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ గ్లోబల్ సమిట్‌కు సంబంధించిన వివరాలు, ఫ్యూచర్ సిటీ ప్రణాళిక, డిజిటల్ స్క్రీన్లపై విజువల్స్, సమిట్ బ్రోచర్లు అందుబాటులో ఉంచనున్నారు. వాలంటీర్లు ప్రజలకు సమిట్ డైలీ షెడ్యూల్‌ను వివరించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు




పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఏ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బీసీ హాస్టళ్ల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నిలిపివేత

**అమరావతి,, పతాకం న్యూస్:** : బిసి హాస్టళ్ల విద్యార్థులను రాష్ట్రంలోని టిడిపి కూటమి సర్కారు మోసగించింది. ఈ ఏడాది టెన్త్ స్టడీ మెటీరియల్ నిలిపివేసింది. రాష్ట్రంలోని 8,068 విద్యార్థులపై ఈ ప్రభావం తీవ్రంగా పడింది. టెన్త్‌లో ఉత్తీర్ణతా శాతం తగ్గిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతున్నా పట్టనట్టు వ్యవహరి స్తోంది. ప్రభుత్వం 2026 మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. బిసి సంక్షేమ శాఖ ఈ ఏడాది నవంబర్ ఒకటిన రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని బిసి హాస్టల్ విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను రూపొందించింది. దీని అమలులో భాగంగా హాస్టల్ విద్యార్థులను మూడు గ్రేడ్లుగా విభజించింది. శ్రీకాకుళం జిల్లాలో 1,024 మంది, విజయనగరంలో 403, పార్వతీపురం మన్యంలో 95, విశాఖపట్నంలో 174, అనకాపల్లిలో 763, అల్లూరు సీతారామరాజు జిల్లాలో 42, కాకినాడలో 232,




తూర్పుగోదావరిలో 88, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమలో 56, ఏలూరులో 197, పశ్చిమగోదావరిలో 99, కృష్ణా జిల్లాలో 171, ఎన్‌టిఆర్ జిల్లాలో 94, గుంటూరులో 150, బాపట్లలో 79, పల్నాడులో 362, ప్రకాశంలో 658, నెల్లూరులో 536, తిరుపతిలో 425, చిత్తూరులో 201, వైఎస్ఆర్ కడపలో 364, అన్నమయ్యలో 453, అనంతపురంలో 779, సత్యసాయిలో 632, కర్నూలులో 974, నంద్యాల జిల్లాలో 444 మంది విద్యార్థులను పదో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేస్తోంది. వీరిలో 2,784 మందిని 'ఎ' గ్రేడ్, 3,660 మందిని 'బి' గ్రేడ్, 1,624 మందిని 'సి' గ్రేడ్ కింద విభజించింది. హాస్టళ్లకు నెలవారీగా కీలక ప్రశ్నలు, జవాబులతో కూడిన స్టడీ మెటీరియల్‌ను ప్రభుత్వం నిలిపివేయడంతో ఆందోళన నెలకొంది. గతేడాది బిసి హాస్టళ్లలోని ఏడో తరగతి విద్యార్థులకు మనబడి, పదో తరగతి విద్యార్థులకు పాఠశాల పేరుతో మెటీరియల్‌ను మంజూరు చేసింది. ఈ ఏడాది నిలిపేసింది.గత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని బిసి హాస్టళ్లు 77.22 ఉత్తీర్ణతా శాతం సాధించాయి. కడప జిల్లాలో ఈ శాతం 82.85గా ఉంది. ఈ ఏడాది మెటీరియల్ సరఫరా కాకపోవడంతో ఫలితాలపై గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. 'సి' కేటగిరి పరిధిలోని హాస్టళ్లపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరఫరా చేయాలని బిసి హాస్టళ్ల వార్డెన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాత్రికి రాత్రే రక్తంలో గ్లూకోజు పెరుగుతోందా?

## క్లోమగ్రంథి ఇబ్బందిలో పడిందనటానికి సంకేతం కావొచ్చు!



వయసుతో సంబంధం లేకుండా మధుమేహం వచ్చేస్తోంది. కొంతమందిలో ఊబకాయం, బరువు పెరగడం, అధిక ఒత్తిడి కారణంగా దీని బారిన పడుతుంటారు. కానీ, ఇలాంటి ముప్పు కారకాలేవీ లేకుండా ఉన్నట్టుండి, రాత్రికి రాత్రే రక్తంలో గ్లూకోజు మోతాదులు పెరిగిపోతుంది. ఇది క్లోమగ్రంథి (పాంక్రియాస్) ఇబ్బందిలో పడిందనటానికి సంకేతం కావొచ్చని తాజా అధ్యయనం చెబుతోంది. తక్షణం మేల్కోవటం మంచిదని పేర్కొంది. ఈ క్రమంలో పాంక్రియాస్ వల్ల మధుమేహం ఎందుకు పెరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం!

సాధారణంగా టైప్2 డయాబెటిస్ క్రమంగా తలెత్తుతూ వస్తుంటుంది. సడన్ డయాబెటిస్ అలా కాదు. ఉన్నట్టుండి రక్తంలో గ్లూకోజు స్థాయి బాగా పెరుగుతాయి. దీనికి పాంక్రియాటైటిస్ (క్లోమం వాపు), దానిపై రోగనిరోధక వ్యవస్థ దాడి చేయటం లేదా అరుదే అయినా పాంక్రియాస్ క్యాన్సర్ వంటి తీవ్ర సమస్యలు కారణం కావొచ్చు. అక్యూట్ పాంక్రియాటైటిస్. అంటే ఉన్నట్టుండి క్లోమగ్రంథి వాపునకు గురైన ప్రతి ఐదుగురిలో ఒకరు ఆ తర్వాత మధుమేహం బారినపడుతున్నట్టు ఫ్రాంటియర్స్ ఇన్ ఫిజియాలజీ తాజాగా ప్రచురించింది. హఠాత్ మధుమేహానికీ క్లోమగ్రంథి ఆరోగ్యానికీ సంబంధం ఉంటున్నట్టు ఇది పేర్కొంది. క్లోమం వాపు, క్యాన్సర్ వంటి సమస్యలు గ్రంథి పనితీరును అస్తవ్యస్తం చేయటం మూలంగా గ్లూకోజు మోతాదుల నియంత్రణ గాడి తప్పుతుందంటున్నారు నిపుణులు.

క్లోమగ్రంథి మనం తిన్న ఆహారంలోని కొవ్వు పదార్థాలను జీర్ణం చేయడంతో పాటు కీలకమైన ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించడంతో శరీరంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంలో ఉంచుతుందంటున్నారు నిపుణులు. ఏదైనా కారణంతో క్లోమగ్రంథిలో అడ్డంకులు ఎదురయినపుడు క్లోమరసం బయటకు రాకుండా లోపలే నిలిచిపోతుందని చెబుతున్నారు. ఇలాంటప్పుడు వాపు మొదలవుతుందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో గ్రంథి వాచినా, గాయపడినా, దానిపై రోగనిరోధక వ్యవస్థ దాడి చేసినా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నట్టుండి పడిపోతుందంటున్నారు. ఇలా ఇన్సులిన్ మోతాదులు హఠాత్తుగా తగ్గటం వల్ల రక్తంలో గ్లూకోజు స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయని పేర్కొంటున్నారు. ఇది మధుమేహాన్ని ప్రేరేపిస్తుందని తెలియజేస్తున్నారు.

**పరీక్షించుకోవటం మేలు :** హఠాత్తుగా డయాబెటిస్ బయటపడితే వయసుతో పాటు వచ్చి ఉండొచ్చని కొట్టిపారేయకుండా క్లోమగ్రంథి సమస్యలేవైనా ఉన్నాయేమో పరీక్షించుకోవటం మంచిదంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బక్కపలుచగా ఉన్నవారు, చురుకుగా శారీరక శ్రమ చేసేవారు, 50 ఏళ్లు పైబడిన వారిలో డయాబెటిస్ లక్షణాలేవీ లేకుండా ఉన్నట్టుండి గ్లూకోజు మోతాదులు పెరిగితే అసలే నిర్లక్ష్యం చేయొద్దని సూచిస్తున్నారు. కడుపు స్కానింగ్, క్లోమగ్రంథి ఎంజైమ్‌ల విశ్లేషణతో అంతర్గత వాపు, కణితుల వంటి సమస్యలను మరింత తీవ్రం కాకముందే గుర్తించొచ్చని చెబుతున్నారు.

**గ్లూకోజు పరీక్షలూ :** అక్యూట్ పాంక్రియాటైటిస్‌కు గురైనవారు క్రమం తప్పకుండా గ్లూకోజు పరీక్షలూ చేయించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, మద్యం అలవాటు గలవారు, క్లోమం వాపుతో కణజాలం చచ్చుబడిన వారికిది తప్పనిసరని వివరిస్తున్నారు. వీరిని నిశితంగా గమనిస్తూ ఉండటం చాలా ముఖ్యమంటున్నారు. సమస్యను ముందే గుర్తించి, చికిత్స తీసుకుంటే పరిస్థితి దిగజారకుండా చూసుకోవచ్చని సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, మద్యం జోలికి వెళ్లకపోవటం వంటి జాగ్రత్తలతో కాపాడుకోవచ్చని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చలికాలంలో చుండ్రు వేధిస్తోందా?



చలికాలం వచ్చిందంటే చాలు, చర్మ సౌందర్యానికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతుంటాయి. మాయిశ్చరైజర్ రాసుకొన్నప్పటికీ చర్మం పొడిబారిపోవడం, పెదవులు పగలడం, పాదాల పగుళ్లు లాంటి సమస్యలు వస్తుంటాయి. ఇలా చర్మం విషయంలో మాత్రమే కాదు, జుట్టు విషయంలో కూడా శీతాకాలంలో కొన్ని సమస్యలు తప్పవు. అలాంటి వాటిల్లో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. ఈ కాలంలో చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు వస్తుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు వంటివి కూడా వస్తాయంటున్నారు నిపుణులు. అయితే, కొన్ని చిట్కాలు పాటిస్తే చుండ్రు సమస్యను వదిలించుకోవచ్చని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

చలికాలంలో సౌందర్య సంరక్షణ విషయంలో నూనెలు కీలకపాత్ర పోషిస్తుంటాయి. అందుకే కొంతమంది రాత్రివేళల్లో మాయిశ్చరైజర్‌కి బదులుగా నూనెలను ఉపయోగిస్తుంటారు. నూనెల్లో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు కుదుళ్లను పొడిబారకుండా చేస్తాయంటున్నారు నిపుణులు. దీంతో చుండ్రు సమస్య తగ్గుముఖం పడుతుందని చెబుతున్నారు. దీనికోసం కొబ్బరి, బాదం, ఆలివ్ వంటి నూనెల్లో ఏదో ఒకదానితో లేదా వాటి మిశ్రమాన్ని తీసుకొని గోరువెచ్చగా వేడిచేయాలంటున్నారు. ఆ నూనెతో మాడును బాగా మర్దన చేసుకోవాలని, ఆ తర్వాత ఒక గంట సేపు అలా వదిలేయాలని పేర్కొంటున్నారు. దీనివల్ల కుదుళ్లు నూనెను పీల్చుకొంటాయని తెలియజేస్తున్నారు. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తల స్నానం చేస్తే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఇలా వారానికి రెండు నుంచి మూడు సార్లు పాటించడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చని సూచిస్తున్నారు. అయితే, శీతాకాలంలో మనం ఉపయోగించే కొన్ని షాంపూలు కూడా చుండ్రు రావడానికి కారణమవుతుంటాయంటున్నారు. కాబట్టి చుండ్రు సమస్య ఉన్నట్లయితే షాంపూల వాడకం విషయంలో సంబంధిత డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని చెబుతున్నారు.

శీతాకాలంలో కుదుళ్లు పొడిబారడం వల్ల చుండ్రుతోపాటు కొంతమందికి తలలో దురద ఎక్కువగా వస్తుంటుంది. దీనికి కలబంద మంచి పరిష్కారం అంటున్నారు నిపుణులు. దీనికోసం కలబంద గుజ్జులో వేపాకుల పొడిని, కొన్ని చుక్కల ఉసిరి నూనెను కలుపుకొని మిశ్రమంగా చేసుకోవాలని చెబుతున్నారు. ఇలా తయారైన మిశ్రమాన్ని మాడుకు అప్లై చేసి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలని పేర్కొంటున్నారు. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో గాఢత తక్కువగా ఉండే షాంపూ ఉపయోగించి తలస్నానం చేస్తే సరిపోతుందని పేర్కొంటున్నారు.

ఈ చిట్కాను వారానికి రెండు సార్లు చేయడం ద్వారా మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. కలబంద జెల్ యువతులలో చుండ్రును తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుందని, ఇది చుండ్రు చికిత్సకు సహజ నివారణగా పనిచేస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్‌లో సైతం చలికాలంలో వేధించే చుండ్రు సమస్యను తగ్గించే గుణాలున్నాయి. ఇది కుదుళ్ల పీహెచ్ స్థాయిలను అదుపులో ఉంచి తలలో ఫంగస్ పెరగనివ్వకుండా చేస్తుందంటున్నారు నిపు1ణులు. అరకప్పు నీటిలో పావు కప్పు యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలుపుకొని, దీన్ని స్ప్రేబాటిల్లో వేసి మాడుపై స్ప్రే చేసుకోవాలని చెబుతున్నారు. ఆ తర్వాత తలకు టవల్ చుట్టి, 15-30 నిమిషాల పాటు ఆరనివ్వాలని పేర్కొంటున్నారు.

# శ్రీకాకుళంలో గుప్పుమంటున్న గంజాయి!

## గుట్టుచప్పుడు కాకుండా వినియోగం, విక్రయాలు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళంలో గంజాయి గుప్పుమంటోంది. మూడేళ్ల కాలంలో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఒడిశా నుంచి విరివిగా జిల్లాలోకి గంజాయిను తీసుకొస్తూ వినియోగం, విక్రయాలు చేస్తున్నారు. పట్టుబడుతున్న వారిలో ఎక్కువ మంది 20 నుంచి 40 ఏళ్ల లోపే ఉంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల కొందరు, ఉపాధి లేక మరికొందరు డబ్బులు వస్తాయనే ఆశతో గంజాయి రవాణా వైపు ఆకర్షితులవుతున్నారు. మరోవైపు ఒడిశా నుంచి జిల్లా మీదుగా యథేచ్ఛగా గంజాయి అక్రమ రవాణా సాగుతోంది. శ్రీకాకుళం మీదుగా రోడ్డు, రైలు మార్గాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలకు పెద్ద మొత్తం గంజాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో గంజాయి అక్రమ రవాణాతో పాటు చాప కింద నీరులా వినియోగం పెరుగుతోంది. పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్న వారిలో అత్యధిక మంది యువకులే ఉంటున్నారు. తక్కువ ధరకు ఒడిశా నుంచి కొనుగోలు చేసి ఎక్కువ మొత్తానికి ఇక్కడ విక్రయిస్తున్నారు. గంజాయి కోసం శ్రీకాకుళం, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం, నరసన్నపేట, ఎచ్చెర్ల, పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు చెందిన యువకులు వారం, పది రోజులకోసారి ద్విచక్ర వాహనాలపై ఒడిశాకు వెళ్తున్నట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో తీసుకొస్తే పోలీసులకు అనుమానం వస్తుందని రెండు నుంచి నాలుగు కేజీల వరకు తీసుకొస్తున్నట్లు సమాచారం. పోలీసుల నుంచి తప్పించుకోవడానికి మారుమూల మార్గాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాలో కేజీ రూ.రెండు వేల నుంచి రూ.3 వేల వరకు కొనుగోలు చేసి తీసుకొస్తున్నట్లు సమాచారం. వారు వినియోగించడంతో పాటు స్నేహితులు, తెలిసిన వారికి పొట్లాల్లో పెట్టి విక్రయిస్తున్నారు. పరిమాణం మేరకు ఒక్కొక్కటి రూ.వంద, రూ.300, రూ.500, రూ.వెయ్యి వరకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. యువతలో ఉన్న బలహీనతను అనువుగా తీసుకుని గంజాయి ముఠా వీరిని ఉచ్చులోకి లాగుతోంది. ఆంధ్రా-ఒడిశా బోర్డరు మల్కన్‌గిరి, ఆర్ ఉదయగిరి, మోహన, గజపతి బ్లాకుల్లో ఉన్న మారుమూల కొండలు, అటవీ ప్రాంతాల్లో గంజాయిని విరివిగా పండిస్తున్నట్లు సమాచారం. దీనిని దళారులు ఒడిశా సరిహద్దు వరకు వరకూ తీసుకొచ్చి అక్కడ నుంచి కూలీలు, చిన్న చిన్న దళారులకు అప్పగిస్తున్నారు. నిఘా లేకపోతే రైలు మార్గం, నిఘా ఎక్కువైతే రోడ్డు మార్గం గుండా గంజాయిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గంజాయిని బస్సులు, కార్లు, రైళ్లలో మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాలకు తరలించి, అక్కడ దళారులకు అందజేస్తున్నారు. తమకు నిజమైన వ్యాపారి ఎవరనేది తెలియదని, కనీసం వారి ఫోన్ నంబర్లూ అందుబాటులో ఉండవని కూలీలు చెప్తున్నారు. కేవలం దళారులు ఫోన్ చేసి ఫలానా వ్యక్తి వేసుకున్న దుస్తుల కలర్, ఎత్తు ఆధారాలు చెప్పి సరుకు ఇవ్వాలని ఆదేశిస్తారు. ఆ ఆనవాళ్లు ప్రకారం గంజాయి నిల్వలు అందజేస్తామని పోలీసు దర్యాప్తులో నిందితులు అంగీకరిస్తున్న పరిస్థితి ఉంది.శ్రీకాకుళం నగరానికి చెందిన ఓ యువకుడు ఇటీవల జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద రెండు కేజీ గంజాయితో పోలీసులకు దొరికాడు. అతడు వినియోగించడంతోపాటు తెలిసిన వారికి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ వంతెన వద్ద కొన్ని వారాల కిందట తొమ్మిది మంది యువకులు 17 కేజీల గంజాయితో పోలీసులకు దొరికారు. అంతా 18 నుంచి 25 ఏళ్ల లోపువారే. గత నెల ఒకటిన పోలీసులు పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో తనిఖీలు నిర్వహిస్తుండగా ఐదుగురు 85 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. అందులో 20 ఏళు కూడా నిండని వారు ముగ్గురు ఉన్నారు. గంజాయి రవాణా చేసి అక్కడున్న మధ్యవర్తికి అందజేస్తే రూ.10 వేలు వస్తాయని చెప్పడంతో తరలిస్తుండగా దొరికిపోయినట్లు పోలీసులకు చెప్పారు. తమిళనాడు తూత్తుకుడి జిల్లాకు చెందిన మారీష్ రాయగడ ప్రాంతానికి చెందిన రాహుల్ వద్ద 14 కేజీల గంజాయి కొనుగోలు చేసి పలాస రైల్వేస్టేషన్‌లో పోలీసులకు పట్టుబడ్డారు.

## విమానాల రద్దుతో ప్రయాణికుల రద్దీ.. 89 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** శీతాకాల ప్రయాణాలు, ఇండిగో విమాన సర్వీసుల రద్దు కారణంగా పెరిగిన ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు భారతీయ రైల్వే కీలక చర్యలు చేపట్టింది. రాబోయే మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా 89 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు వివిధ రైల్వే జోన్ల పరిధిలో 100కు పైగా ట్రిప్పులు నడపనుంది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రయాణాలను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రద్దీని ద ృష్టిలో ఉంచుకొని సెంట్రల్ రైల్వే 14, వెస్టన్ రైల్వే 7 ప్రత్యేక సర్వీసులను ప్రకటించాయి. అలాగే సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, నార్తర్న్ రైల్వే పరిధిలో కూడా పలు ప్రధాన నగరాల మధ్య అదనపు రైళ్లను నడుపుతున్నారు. ముఖ్యంగా ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, లక్నో, పూణె, పాట్నా వంటి రద్దీ మార్గాల్లో ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. దక్షిణ మధ్య రైల్వే కూడా శనివారం నుంచి మూడు ప్రత్యేక రైళ్లను ప్రారంభించింది. వీటిలో చర్లపల్లి - షాలిమార్, సికింద్రాబాద్ - చెన్నై ఎగ్మోర్, హైదరాబాద్ - ముంబై ఎల్‌టీటీ సర్వీసులు ఉన్నాయి. ఈ ప్రత్యేక రైళ్ల ఏర్పాటుతో సాధారణ రైళ్లపై భారం తగ్గడంతో పాటు ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ వెసులుబాటు లభిస్తుందని రైల్వే శాఖ భావిస్తోంది. వివిధ మార్గాల్లో ప్రకటించిన ఈ అదనపు సర్వీసులు ప్రయాణికులకు భారీ ఊరటనిస్తున్నాయి

## రైతులకు హామీలు, వినతుల పరిష్కారానికి ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోండి: ప్రత్యేక అధికారి నాగలక్ష్మి

**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో రైతు వినతుల పరిష్కారానికి మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి నాయకత్వంలో తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం జరిగింది.రైతులు సమర్పించిన వివిధ వినతులను త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించాలన్నదే ఈ సమావేశం లక్ష్యం అని తెలిపారు. రైతుల సమస్యలపై సమగ్ర సమీక్ష చేసి, పెండింగులో ఉన్న వినతుల పరిశీలనను వేగవంతం చేయాలని తాసిల్దార్ నాగమ్మకు సూచించారు.కార్యాలయ సిబ్బంది ప్రతి వినతిని సీరియస్‌గా తీసుకుని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు




## విరాట్ కోహ్లి 100 సెంచరీలు సాధించగలడు: గవాస్కర్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు పూర్తి చేసే సత్తా ఉందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో కోహ్లీ ప్రదర్శించిన అద్భుతమైన ఫామ్‌ను చూస్తే ఈ రికార్డును అందుకోవడం అసాధ్యమేమీ కాదని విశ్లేషించాడు. 2027 ప్రపంచకప్ వరకు కోహ్లీ తన కెరీర్‌ను కొనసాగించే సత్తా ఉందని పేర్కొన్నాడు.దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో కోహ్లీ రెండు సెంచరీలతో సహా మొత్తం 302 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ గవాస్కర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 84 శతకాలున్నాయి. వంద సెంచరీల మార్కును చేరడానికి మరో 16 శతకాలు అవసరం. కోహ్లీ కనీసం మరో మూడేళ్లు ఆడితే ఇది సాధ్యమే. అతను తన బ్యాటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాడు" అని గవాస్కర్ తెలిపాడు.

"2027 ప్రపంచకప్ నాటికి భారత్ దాదాపు 35 వన్డేలు ఆడే అవకాశముంది. కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగిస్తే 100 సెంచరీలు పూర్తి చేయగలడు. అయితే న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు నెల రోజుల విరామం దొరికింది. ఈ గ్యాప్ అతని ఫామ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి" అని గవాస్కర్ విశ్లేషించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు సచిన్ టెండూల్కర్ మాత్రమే 100 సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే. ఇక భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జనవరి 11 నుంచి జరగనుంది.

## గిల్, పాండ్యా రీఎంట్రీ...

# నేటి నుంచి దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్



వచ్చే ఏడాది స్వదేశంలో జరిగే టి20 ప్రపంచకప్‌కు తమ సన్నాహాలను పక్కాగా మొదలుపెట్టేందుకు ప్రపంచ ఛాంపియన్ భారత్ సిద్ధమైంది. ఇందులో భాగంగా దక్షిణాఫ్రికాతో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో బరిలోకి దిగుతోంది. రేపు కటక్ లో తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. స్టార్ ఆటగాళు శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి రావడంతో టీమిండియా మరింత పటిష‘ంగా మారింది. ఈ సిరీస్ ద్వారా వరల్డ్ కప్ జట్టు కూర్పుపై ఓ స్పష్టతకు రావాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది.

గాయం కారణంగా దాదాపు నెల రోజులు ఆటకు దూరమైన గిల్, ఆసియా కప్‌లో గాయపడిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పునరాగమనం జట్టుకు ఎంతో శుభదాయకం. గిల్ రాకతో యువ సంచలనం అభిషేక్ శర్మతో కలిసి మరోసారి పటిష‘మైన ఓపెనింగ్ జోడీ బరిలోకి దిగనుంది. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనతో పాటు దేశవాళీ టి20 టోర్నీలో అభిషేక్ అదుతేమైన ఫామ్‌లో ఉన్నాడు. హార్దిక్ రాకతో బ్యాటింగ్ డెప్త్‌తో పాటు బౌలింగ్ విభాగంలోనూ సమతుల్యం ఏర్పడుతుంది.

అయితే, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ జట్టును కలవరపెడుతోంది. గత 20 టి20 మ్యాచ్‌లలో ఒక్క అర్ధ శతకం కూడా చేయలేకపోయిన సూర్య, కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ సిరీస్‌లో అతను తిరిగి ఫామ్ అందుకోవడం జట్టుకు అత్యవసరం. మరోవైపు, వికెట్ కీపర్ స్థానం కోసం సంజూ శాంసన్, జితేశ్ శర్మ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది.




# నేడు 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి మొదటి పాట ప్రోమో



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమాలోని మొదటి పాట ప్రోమోను డిసెంబర్ 9న సాయంత్రం 6:30 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది.

'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఈ క్రేజీ ప్రాజెక్టుకు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండటం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. "మీరు ప్రేమించిన, ఈలలు వేసిన పవర్ స్టార్ ఇప్పుడు మరింత శక్తి, సరికొత్త యాటిట్యూడ్‌తో రాబోతున్నారు" అంటూ చిత్ర యూనిట్ ఈ పాటపై అంచనాలను పెంచింది.

ఈ పాటను ప్రముఖ బాలీవుడ్ సింగర్ విశాల్ దద్లానీ ఆలపించగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజా ప్రకటనతో పవర్ స్టార్ అభిమానుల్లో పండగ వాతావరణం నెలకొంది. డీఎస్పీ మ్యూజికల్ బ్లాస్ట్ ఎలా ఉండబోతోందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# కార్తి కొత్త సినిమాలో ఆత్మలతో మాట్లాడే పాత్రలో కృతి శెట్టి



యువ కథానాయిక కృతి శెట్టి తనకు ఎదురైన ఓ వింత అనుభవాన్ని పంచుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం కావడానికి సరిగ్గా ముందు రోజు రాత్రి, తన హోటల్ గదిలో ఒక ఆత్మను చూశానని ఆమె వెల్లడించారు. తమిళ నటుడు కార్తి హీరోగా, నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వా వాత్తియార్' చిత్రంలో కృతి శెట్టి నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆమె ఆత్మలతో మాట్లాడే ఒక జిప్సీ యువతి పాత్రను పోషిస్తున్నారు. ఈ పాత్ర గురించి మాట్లాడుతూ, "ఈ సినిమా షూటింగ్ మొదలవడానికి ముందు రోజు రాత్రి నాకో వింత అనుభవం ఎదురైంది. మా అమ్మతో కలిసి హోటల్ గదిలో ఉన్నప్పుడు ఒక ఆత్మ రూపాన్ని చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద శబ్దం వచ్చి అది మాయమైంది. ఆ ఆత్మ నాకు సహాయం చేయ డానికి వచ్చిందో లేక పాత్ర కోసం నేను చేస్తున్న సాధన వల్ల వచ్చిందో తెలియదు" అని కృతి తెలిపారు. తనకు మొదటి నుంచి ఆత్మలపై నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు. "నేను తుళు సంప్రదాయానికి చెందిన దాన్ని. మేము మా పూర్వీకులను దేవతలుగా పూజిస్తాం. వారు ఎప్పుడూ మమ్మల్ని కాపాడుతూ ఉంటారని నమ్ముతాం. ఈ ఘటనతో ఆ నమ్మకం మరింత బలపడింది" అని వివరించారు. ఈ అనుభవం వల్ల సినిమాలో తాను పోషిస్తున్న పాత్రపై మరింత నమ్మకం కలిగిందని, నటనలో అది తనకు బాగా ఉపయోగపడిందని కృతి శెట్టి అన్నారు.






# సుశాంత్‌తో పెళ్లి వార్తలపై మీనాక్షి చౌదరి టీమ్ క్లారిటీ



టాలీవుడ్ నటి మీనాక్షి చౌదరి, హీరో సుశాంత్ పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆమె టీమ్ స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. వీరిద్దరి పెళ్లి వచ్చే ఏడాది జరగనుందంటూ గత రెండు రోజులుగా కొన్ని మీమ్ పేజీలు, సోషల్ మీడియా ఖాతాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి.

కొన్ని రోజుల క్రితం మీనాక్షి, సుశాంత్ ఓ ఎయిర్‌పోర్టులో కలిసి కనిపించడంతో ఈ వదంతులకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో మీనాక్షి టీమ్ అధికారికంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. "సుశాంత్, మీనాక్షి కేవలం మంచి స్నేహితులు మాత్రమే. వారిద్దరి మధ్య స్నేహం తప్ప మరే బంధం లేదు" అని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని, మీనాక్షికి సంబంధించిన ఏ విషయమైనా తామే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపింది. ఈ పుకార్లకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరింది.

ఇంతకుముందు కూడా ఇదే తరహా ప్రచారం జరగగా, స్వయంగా మీనాక్షి చౌదరి స్పందించి అవన్నీ అబద్ధాలని కొట్టిపారేశారు. అయినప్పటికీ వదంతులు ఆగకపోవడంతో ఆమె టీమ్ మరోసారి వివరణ ఇచ్చింది. 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలో మీనాక్షి, సుశాంత్ కలిసి నటించారు. ఆ సినిమా సమయం నుంచి వారి మధ్య మంచి స్నేహం కొనసాగుతోంది.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**